Reg. No. M. 2580

సం॥ చందా రు ౪ లు.

# జమీన్ రైతు

జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

సంపుటము ౨ | శనివారము ౨౮—౧—౩౩ నెల్లూరు | సంచిక ౨౧

# రైతుసంఘ దిగ్విజయము.

—o—

వెంకటగిరి, సూలూరుపేట, తాలూకాబోర్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు రయితుసంఘమువారే యెన్నుకొనబడుట.

—o—

## జమీందారుల తీవ్ర ప్రయత్నములు భగ్నమగుట.

---

### వెంకటగిరి తాలూకాబోర్డు.

ఈ తాలూకాబోర్డు ఎన్నికలు వెంకటగిరి డిప్టీ తహశీలు దారుని గారిచే ఈ నెల 25 తేది 12 గంటలకు జరుపబడెను. రయితు సంఘాధ్యక్షులగు కటికనేని కల్యాణరావుగారును, జమీందారు పక్షమున [illegible], రాజబంధువు అయిన బల్లార్కు వెంకట సుబ్బరామయ్యగారును పోటీచేసిరి. చెరి ఆరు ఓట్లు రాబడినవి. తర్వాత లాటరీవేయగా కల్యాణరావుగారే గెలిచిరి. సాయంత్రము 4 గంటలకు ఉపాధ్యక్షుని యెన్నికలు జరిగినవి. జమీందారుపార్టీ సభ్యులు 6 గురును సభకురాలేదు. రైతుపార్టీవారు 6 గురును గూడ వెంకటగిరి తాలూకా రయితు సంఘమునకు ముఖ్యసభ్యులైన శ్రీ ప్రగాఢ వాస్తవ్యులు కాసరం చెంచురెడ్డిగారిని ఉపాధ్యక్షులుగా యేకగ్రీవముగా యెన్నుకొనిరి.

ఓటుచేసిన వివరములు.

రయితుపార్టీవారు

1. కటికనేని కళ్యాణరావుగారు.
2. కటికనేని వెంకటాద్రిరావుగారు.
3. కాసరం చెంచురెడ్డిగారు.
4. జకరయ్యగారు. (?)
5. జూపల్లి రంగయ్యగారు.
6. సిబాన్ చెంచలురెడ్డిగారు. (?)

జమీందారి పార్టీవారు.

1. జూపల్లి వెంకటాద్రిరావుగారు.
2. బల్లార్కు వెంకటసుబ్బరామయ్యగారు.
3. మహమ్మద్ ఖాజాదస్తగిరిసాహెబుగారు.
4. కట్టా వీరాస్వామిరెడ్డిగారు.
5. ముప్పాళ్ల నరసరాజుగారు. (?)
6. ఆదిమాంధ్రసభ్యుడు.

### సూలూరుపేట.

ఈబోర్డు అధ్యక్షయెన్నికలు ఈనెల 26 వ తేది ఉదయం 8 గంటలకు సూలూరుపేటలో జరుపబడినది. నెల్లూరుజిల్లా జమీందారీ రయితు సంఘ ప్రధానకార్యదర్శిగారగు బద్దిపూడి వెంకటనారాయణరెడ్డిగారును, జమీందారు పక్ష అభ్యర్థి చేనాదు వాస్తవ్యులు చేటు శ్రీనివాసులురెడ్డిగారును పోటీ చేసిరి. వెంకటనారాయణరెడ్డిగారికి 6 ఓట్లును శ్రీనివాసులురెడ్డిగారికి 5 ఓట్లును రాబడి చదువ వెంకటనారాయణ రెడ్డిగారు గెలిచినట్లు ప్రకటించిరి. రయితుపార్టీకి గలిగిన ప్రథమవిజయమునకు ప్రజలలో అత్యధిక సంతోషము ప్రకటించిరి. యొక్కటేటు దివాన్ చేష్టలగారి అనుమానముల తీవ్రకృషి నిష్ఫలమగుటయు, అధికబాధలననుభవించిన రయితుపార్టీ గెలుపుటయు జూడ సంఘమునకు దైవబలమున్నట్లు స్పష్టపడుచున్నది.

# ఎస్టేటులాండు ఆక్టుసవరణచట్టము

—(o)—

వేమవరపు రామదాసు పంతులుగారి ప్రకటన.

—:o:—

మదరాసు ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణ చట్టము శాసనసభా సమావేశమున నేడు చర్చకు వచ్చుచున్నది. ఈచట్టమును పరిశీలించిన శాసన సభోప సంఘమువారు చట్టమునందు కొన్ని మార్పుల గావించియుండిరి. వారినివేదికము, గత అక్టోబరు 11 వ తేదీని ఫోర్టు సెయింటు జార్జి గెజెటునందు ప్రకటింప బడెను. ఉపసంఘమువారు తమ నివేదికారంభమున నిటుల దెలిపిరి. "1908 సంవత్సర మొట్టమొదట ఎస్టేటులాండు ఆక్టు ఏ సిద్ధాంతముపై నాధారపడునటుల రచింపబడెనో ఆ సిద్ధాంతముల తప్పరాదను విషయమును దృష్టియందుంచుకొనియే తదనుగుణముగ సవరణల మాత్రమే మేమిందు గావించితిమి" ఉపసంఘమువా రిటుల ప్రకటించినను, కొన్ని విషయములయందు మొదటి శాసనముయొక్క ప్రధాన సిద్ధాంతములకు చాల విరుద్ధముగ సవరణలను సూచించియుండిరి. మొదటిశాసనము లంకభూములకును, ఎస్టేటునందలి యితర భూములకును యేవిధమగు విచక్షణను పాటింపలేదు. ఒకభూమి, రైయితీభూమియా కమతము భూమియాయను విషయము, భుక్తి స్వభావమును గురించిన కొన్ని నిబంధనలను బట్టి నిర్ణయింపబడునటుల మొదటి శాసనమున చేర్చబడెను. యీనిబంధనలు లంకభూములకును, యితర భూములకునుగూడ ఒకే విధముగ వర్తించును. కాని ప్రస్తుతచట్టము లంకభూముల సంబంధమున విచక్షణను గన్పరచుచున్నది. దీనివలన, లంకభూములలో జిరాయితీ హక్కును సంపాదించుకొను నవకాశములు చాలవరకు తగ్గింపబడెను. ఆచారమునను జమీందారు అనుమతివలనను లేక వరుసగా 12 సంవత్సరములకంటె నెక్కువకాలము భుక్తమువలన, లేక, జిల్లాకలెక్టరా భూమిని, పాత బంజరని నిర్ణయించుచో, సంవత్సర శిస్తుపై 2½ రెట్లు నజరానా చెల్లించుటవలనగాని మాత్రమే ఆభూములందు జిరాయితీ హక్కు సంభవించును. జిల్లాకలెక్టరు, కొన్ని లంకభూములను రాయితీభూముల శ్రేణినుండి తొలగింపవచ్చును. అట్టిభూములలో జిరాయితీ హక్కును సంపాదింప వీలులేదు. మొదటి శాసనము శాసనసభయందు చర్చయందున్నపుడు, శ్రీ శ్రీ సర్ బి. ఎల్. శర్మగారు, లంకభూములను, శాసనమునుండి మినహాయించుటకు ప్రత్యేకముగ నొక ప్రతిపాదనను దెచ్చెను. కాని అప్పటి శాసనసభవారు, ప్రభుత్వ సభ్యుడగు ఫోర్బ్సుగారి సలహా ననుసరించి అట్టి మినహాయింపును నిరాకరించిరి. కనుక, లంకభూములను గూడ నీ శాసనముక్రిందకు దెచ్చుట, మొదటి శాసనముయొక్క ప్రధానోద్దేశములలో నొకటియని దెలియవచ్చును. కనుక క్రొత్తచట్టమునందలి ఏర్పాటు లా సిద్ధాంతమునకు చాల విరుద్ధముగ నున్నదని వేరుగ చెప్పనక్కరలేదు. పిదప ఈనాందార్లు భూస్వాములు గారని, క్రొత్త చట్టమునందు నిర్వచింప బడెను. ఇదిగూడ ప్రాతిశాసన సిద్ధాంతములకు విరుద్ధమే.

## అసంతృప్తికరము, రైతుహక్కులకు భంగకరము

ప్రభుత్వమువా రిపుడు దెచ్చినచట్టము చాల అసంతృప్తికరముగ నుండుటయే గాక, జమీందారీ రయితు దృష్టియందు, ఇదివరకు కంటె అధ్వాన్నముగకూడ నున్నది. ఎస్టేటులోని యిరిగేషను వర్క్సులను మంచి మరమ్మతులలో నుంచవలసిన బాధ్యత జమీందారుపై నున్నటుల, చట్టమునందెచ్చటను సూచింపబడలేదు. యీవిషయమున, ఉపసంఘమువారు కొన్ని సవరణల గావించిరి. కాని ఆసవరణ లాచరణయందు రయితుల క్షేమాభివృద్ధినుపకరింపజాలవు. కనుక నందు మించిన వ్యత్యాసమేమియు లేదనియే చెప్పవచ్చును. యిరిగేషను వర్క్సులను భూస్వాములు మంచి మరమ్మతులలో నుంచవలెనని గాని సదరు మరమ్మతుల గావించుటకగు సొమ్మును జమీందారునుండి వసూలు చేయుటకుగాని తగిన యేర్పాటుల గావింపని చట్టము రయితులకు నిరుపయోగకరము. మరమ్మతులు గావింపబడువరకు పల్లపుశిస్తును తాత్కాలికముగ చెల్లింపకుండ నుండుటకు చట్టమునందు సూచింపబడిన మార్పులైనను, కేవలము మృగతృష్ణలవంటివే గాని నిజమైనవి గావు. యెంతయో శ్రమపడి వ్యయముపెట్టి కాలాతీతమునకు లోనైనగాని రయితు లీ సదుపాయము నుపయోగించుకొన జాలరు. అందువలన నా యేర్పాటు ఆచరణయందు నిష్ఫలమనియే చెప్పవలెను.

## రైతులకు కావలసినవి.

జమీందారీయందలి బీడుభూములను, అడవులను, పశువుల మేపుకొనుటకును వ్యవసాయ సామగ్రుల దొరువుల కొరకును ఉపయోగించుకొన వీలు వలయునని యెంతయో కాలమునుండి రైతులాందోళన మొనర్చుచున్నారు. ఆ కష్టముల నీచట్టమేమాత్రము నివారించుటలేదు. యీ చట్టము రయితుల కేవిధమగు ప్రయోజనములుగాని కల్పించెనని చెప్పుట కేమాత్రము నవకాశములేదు. అంతియగాదు. యీచట్టమునందలి నిబంధనలలో కొన్ని మొదటి శాసనముకంటెను, రయితుల కెక్కుడు ప్రతికూలముగ నున్నవి.

## ప్రభుత్వ చట్టమునకు భంగకరము

ఎస్టేటులాండు ఆక్టుసవరించుటకు ప్రజాప్రతినిధులలో నొకరగు సి. సత్యనారాయణగారు నోటీసు నొసగియుండిరి. దాని నుపపాదించుట కనుమతిగూడ నొసగబడెను. కాని అటుపిమ్మట వారు తమ శాసనసభ్యత్వము వదలుకొనిరి. దానితో నా చట్టమునకు కాలదోషముపట్టెను. అటుపిమ్మట సామి వెంకటాచలంశెట్టిగారదేచట్టము నుపపాదించుట కనుమతినందెను. ప్రస్తుత మీచట్టము శాసనసభలో చర్చింపబడి పరిష్కరింపబడునెడల సామి వెంకటాచలంశెట్టిగారి చట్టమీ సమావేశమున చర్చింపబడుట కవకాశముండదు. అంతియగాదు, ప్రస్తుత మమలు నందున్న శాసనము నిపుడీ ప్రభుత్వ చట్టమువలన సవరింప నిచ్చునెడల రాజకీయ సంస్కరణల యనంతర మేర్పడు మొదటి శాసనసభయందైనను, సమగ్రమగు మరియొక సవరణ చట్టమును దెచ్చుట దుస్సాధ్యమగును అనగా యిపుడీ చట్టమును గావింపనిచ్చినచో, రైతుల కష్టములనివారించు చట్టనిర్మాణము కొన్ని సంవత్సరముల వరకు సాధ్యముగాదు.

## ఏపక్షమువారికిని సంతృప్తికరముగాదు

జమీందారుల దృష్టితో జూచినను, యీచట్టముయొక్క ప్రయోజనకర మైనటుల గన్పించదు. శాసనసభోప సంఘమున జమీందారుల ప్రతినిధులలో నొకరగు డాక్టరు సుబ్బరాయనుగారు ఈచట్టమును గురించి యిటుల నుడివిరి. "ఈచట్టము 120 క్లాజులు గల్గియున్నను, రైతులకుగాని, జమీందారులకుగాని నిరంతరమున్న ముఖ్యవిషయములలో నేదియుగాని పరిష్కరించుటలేదు. జమీందారులకును రైతులకును గల సంబంధమును గుఱించిన ప్రధాన విషయముల నీచట్ట మావంతయు సంస్కరించుటలేదు. కనుక నిది, యిరు పక్షములలో నెవరిని సంతృప్తిపరచజాలదు."

## యూనివర్సిటీ కమీషన్.

## మునిసిపాలిటీ సంకుచితబుద్ధి.

ప్రపంచమంతట విఖ్యాతి గన్న తత్వశాస్త్రజ్ఞుడును ప్రొఫెసర్. రాధాకృష్ణన్ గారును, ప్రకృతిశాస్త్రపరిజ్ఞాన మందును పరిశోధనయందును ప్రఖ్యాతి గడించిన సర్. సి. వి. రామనుగారును మున్నగు మహాశయులు తే 16-1-33 దిన నెల్లూరు పురమునకు వేంచేసినపుడు పురపాలక సంఘమువారభినందన పత్రమును సమర్పింపక సంకుచిత బుద్ధిని గనపరచిరి. అభినందనపత్రము సమర్పింపవలయునా లేదాయని అభిప్రాయమును కనుగొనుటకు నోటీసు సభ్యులకు పంపబడెనని తెలియుచున్నది. అట్టిచో అధికసభ్యులు వలదనినందువలన యివ్వబడలేదా? లేక చేర్మెను గారికిష్టము లేక ఉపేక్ష చేయబడినదా? చేర్మెనువారీవిషయములో శ్రద్ధవహించకుండుటకు కారణమేమి? అభినందన పత్రమును సమర్పింపకుండినందులకు పురమున కాపురించిన [illegible] పౌరులు వీరిచర్యను గర్హించుచున్నారు.

పి. వి. యస్.

## పట్టాభిరామయ్యగారికి బహిరంగ లేఖ.

లక్కవరం కాపురస్థులును, వెంకటగిరి జి॥ రై॥ సంఘకార్యదర్శిగారయిన పిలంరాజు పట్టాభిరామయ్యగారికి:

అయ్యా,

తాముదర్శి తాలూకాబోర్డులో సంఘ పక్షమున ఒక సభ్యులుగాయుండి మొన్నటి అధ్యక్షుని యెన్నికలలో తాము చేసిన చిత్రచర్యమమ్ముల నిర్ఘాంతపరచినది. కేసరపల్లి గో[illegible]గారి యుపన్యాసమైనను మమ్ముల సద్వర్తనకు త్రిప్పలేక పోవుట విచారకరము. తాముతాలూకా బోర్డుకు వచ్చువరకు రయితుసంఘముపేరు చెప్పుకొని సభ్యులయినతర్వాత జమీందారునకు భయపడియా లేక యితరఆశల చేతనో రయితు సంఘాభ్యర్థికి ఓటునివ్వక మోసగించుట రయితులు మన్నించజాలకున్నారు. తాము తమనిజస్వరూపమును బైటపెట్టి రయితుసంఘమును గోతిలో త్రోయక మమ్ముద్ధరించవ ప్రార్థన.

ఇట్లు
నోరులేనిదర్శి రైతులు.

## చందాలమాటేమి?

ఒకవంక జమీందారులు లక్షలాది ధనమును కొల్లబెట్టి పత్రికల సాగించుటయు, యితర పత్రికలనోళ్ళు కట్టివేయుటయు చేయుచుండ, అమాయిక రయితులు తమపక్షమున నిర్భయముగ పోరాడుచు ఆకలిదప్పులకు అలవటించు తమపక్షపత్రికల పోషించక నిద్రించుచుండుట విచారకరము. ఇంకనయినను జమీందారులు బాహాటముగా రయితు జీవితములపై స్వారిచేయు గుఱ్ఱపుగిట్టల చప్పుడులకుగాని వారికోరడా వ్రేటులకుగాని వెరగక తమహక్కు భుక్తముల కాపాడుకొనుచుకొన్నచో వెంటనే తుది జీవితములతో చేతులు చాపుచున్న తమపత్రికల కాపాడుట పరమధర్మము.

సంవత్సరములాది పత్రికల చదువుకొనుచు చందాలనివ్వ సంకల్పించుకొనని పాఠకమహాశయులు వెంటనే చందాలనిచ్చి పత్రికను నిలువబెట్టెదరుగాక.

వ్యవస్థాపకులు.

## హనుమంతుని పాడులో అల్పాహార విందు.

ఈనెల 25 తేదీన హనుమంతుని పాడు గ్రామములో కందుకూరు, కనిగిరి, పొదిలితాలూకాబోర్డు అధ్యక్షులకు బోర్డు ఉపాధ్యాయుడు యాదగలక్ష్మి నరసయ్య గారు అల్పాహార విందు యేర్పాటుచేసిరి. సాయంత్రము 4-30లకు కాలనిర్ణయమయి యుండగా రా॥బ॥ అబ్బాయినాయుడు గారున్నూ, మాలెకొండారెడ్డిగారున్నూ సకాలమునకు రానందున, ప్రోగ్రాముమారినది. ఆకారణమున రెవరెండ్. జి. హెచ్ బాగ్రిక్ దొరగారున్నూ మరికొందరు పెద్ద మనుష్యులు వెళ్ళిపోయిరి. రాత్రి 8 గంటలకు టీపార్టీ జరిగినది. పొద్దుపోవుటచే టీపార్టీయేగాక భోజనపార్టీ గూడ జరిగినది. యీకర్చంతయు యీ పురి వైశ్యబృందమే భరించినదట. కారణము మాలకొండారెడ్డిగారి మామగారగు గంటా మాలకొండారెడ్డిగారి భయము చేతనో, లేక వారియందుగల భక్తి చేతనో. అయియుండనోపు. యీ టీపార్టీలో అబ్బు బాలయ్యగారిని కలువక పోవుట "అగ్రమొద్దుకేకట్" అనేదానికంటె అన్యాకను పడదు. రెడ్డిగారు తాముచేసిన తప్పునకుతామే అభిజాత్య పడియుండనోపు.

"పురవాసి"

## తిరిగి దర్శి యెలక్షన్.

దర్శిజిల్లాబోర్డు స్థానమునకు సం మహారాజాగారు రాజీనామా నిచ్చుటచే తిరుగా యెలెక్షనుకు రాబోవుచున్నది. రాజాగారిపక్షమున దివానుగారును, రైతు పక్షమున పోట్లపల్లి సుబ్బనాయుడుగారును పోటీచేయుచుందురనియు, యెలక్షను ఫిబ్రవరి తే 22 ది జరుగుననియు తెలియుచున్నది.

జమీందారీరైతు

శనివారము.

జ—౧—33.

# రైతుపక్ష విజయము.

జిల్లాబోర్డు ఎన్నికలు.

జమీన్దారీ రయితుద్యమమున క్రొత్తెడల విజయ పరంపరలు సమకూరుచున్నవి. మూమూలలందవి పల్లెటూరి రయితు తనలోతాను కుమిలి కృంగుచున్నయుదంత మెుకప్పుడు ప్రపంచ మెరుగదు. నేడు రయితుకష్టములు ప్రజాభిమానుల దృష్టి నాకర్షించి, యఖిల జనసానుభూతిని బడయుచున్నది. చెన్నరాష్ట్ర రాజకీయ రంగమున జమీనురయితుసమస్య ప్రధాన స్థానము నాక్రమించుచున్నది. జమీందారు లీయుద్యమమును ద్విగుణీకృతోత్సాహముతో నడంచ ప్రయత్నించుచున్నారు. జమీనురయితుల యాందోళనము స్వార్థప్రేరితమని ప్రపంచమును కన్నుగట్టనున్యసించుచున్నారు. కాని సత్యమెన్ని నాళ్ళుదాగగలదు.

చెన్నరాజధానియందలి జమీందారివర్గమంతయు బొబ్బిలిరాజాగారి యాధిపత్యమున ప్రజాసంస్థలను ముట్టడింప దాడివెడలినది. శాసనసభలను, లోకలుబోర్డులను హస్తగతమొనరించుకొని అధికారపదవుల నాక్రమించి నియధికారబలమున రయితువర్గమును బొటనవ్రేలిక్రింద నుంచజూచుచున్నారు. తంజనగర యుదంత శాసంతరము జమీందార్ల దృక్పథములో నీలత్వమును స్పష్టముగ గన్పించుచున్నది. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్టణము, మండలస్థానికసంస్థలందు ప్రత్యక్షముగను, పరోక్షముగను, జమీందారివర్గము ధనాధికారముల వినియోగించి ప్రజాపక్షమును తాత్కాలికముగ నోడింపగల్గెను. గుంటూరుమండలమునను వ్యూహాస మ్మర్దము జరిగినది. గాని తుదకు ప్రజాపక్షమే జయభేరి మ్రోయించగల్గెను. ఈయుబలాటమంతయు లోకలుబోర్డులు యధికారము భావిశాసనసభామెన్నికలయందుపయోగించుకొనుటకే!

వెంకటగిరి కుమారరాజాగారు జమీందారివర్గమునందు గడ్డగట్టిన కన్సర్వేటివు. నెల్లూరుమండలమునందలి లోకలుబోర్డుల యాక్రమణము భావియధికారపరిగ్రహముకొఱకే యని మోమోటమిలేక చాటుచుండెను. లోకలుబోర్డులకు తామునిలుచుటయే గాక, తమతాబేదారుల సభ్యస్థులుగ నియమించి నెల్లూరుమండల స్థానికసంస్థలను సంస్థానముయము గావింపదలంచిరి. తామునాయకులు, తమవెంత గాంధ్రుఅనుచరులు. అహో! కుమారరాజాగారి రాజనీతిచతురత యెంతటి విశాలమైనది. దివానులు, పేష్కార్లు, తహసీలుదార్లు, వీరేనా ప్రజాప్రతినిధులు? తమయక్రమముల నెత్తిజూపి సక్రమపథమును జూపిన ప్రజాభిమానులు వెంకటనారాయణరెడ్డి, కళ్యాణరావు గార్లు వీరికిగిట్టలేదు. సూళూరుపేట తాలూకాబోర్డు ప్రజాపక్ష వశమగునేమో యని తత్తరపడి అసలుబోర్డు విభజనమున కంగీకరింపలేదు. పిదప సర్కారు విభజనమునకు సూత్రప్రాయ సంయోగము జరిగినది. ఎన్నికలలో దివానుమొదలు జవానువరకుగల యుద్యోగులు రయితుప్రతినిధులకు వ్యతిరేక ప్రచారముసల్పిరి. రయితులలో రయితులకే మనస్పర్థల గల్పించి, చీల్చిపాలించిరి. అయినను సూళూరుపేట, వెంకటగిరి తాలూకాలయందు ప్రజాభిభక్తములగు సభ్యత్వపదవులు రయితుప్రతినిధులకే లభించినవి. ప్రజాసంస్థలకు ప్రజలే నాయకులని వెంకటగిరియందు దైవమే నిర్ణయి మొసగినది. రయితువర్గమునకు చేకూరిన యీప్రథమ దిగ్విజయమునకు పసుపు కుంకుమలతో పవిత్రాలములపాటు పరిఢవిల్లుగాక!

* * *

తాలూకాబోర్డు యెన్నికలు ముగిసినవి. ఫిబ్రవరి తే 9 ది జిల్లాబోర్డుయెన్నికలు రానున్నవి. అధ్యక్షపదవికి కుమారరాజాగారును, వారికి ప్రత్యర్థిగ నొక ప్రజాపక్షాభ్యర్థియు పోటీ సల్పనున్నారు. ధర్మాధర్మములకు సంకులసమరము ప్రాపసగినది. లోకలుబోర్డులు ప్రజాసేవార్థమా? లేక శాసనసభా సభ్యత్వమునకు సోపానముగ నుండుటకా యను ప్రశ్న తేల్చవలసియున్నది. కుమారరాజాగారు గత మువ్వది మాసములుగ జేసినఘనకార్యము లెయ్యవి? స్థానభ్రష్టత్వమును, విదేశవిహారములునే ప్రజాసేవకు లక్షణములగుచో, మాకు వివాదములేదు. కాని నోరువాయిలేని బీదరైతుల కనువగు విద్యావ్యాపకము, ఆరోగ్యసంరక్షణము, రాకపోకల కుపయుక్తములగు రోడ్లు; గ్రామపునరుద్ధరణముచే ప్రజాభ్యుదయములగు కార్యములగుచో, కుమారరాజాగారి సేవ నిండుసున్నాను సున్నయే. ఇట్టి విశిష్ట ప్రముత్తతోనుండి మరల నధ్యక్షపదవి నర్థించుటయే గొప్పలోపము. అట్లర్థించినను సభ్యులు వేలకొలంది ప్రజలు తమచే నిడిన బాధ్యతను తెగతేరకు జమీందారునకు గుత్తకిచ్చుట క్షంతవ్యమ్యముగాని మహాపరాధము. ఈ సమస్య ఒక్క నెల్లూరునకు సంబంధించినదిగాదు. అఖిలమండలప్రజామూర్కులు నెల్లూరువంకకే మరలియున్నవి. ఎస్టేటులాండు చట్టసవరణ సందర్భమునను, వివిధ స్థానికసంస్థల పరిపాలనాగ్రసవిషయమునను ప్రజలకు శాశ్వతాపకారము చేయనెంచిన కుమారరాజాగారిని మరల గద్దెనెక్కించి నుయ్యాలనూచునా? లేక ప్రజాభీష్టముల ఫలవంతముజేయునా? యని చెన్నరాష్ట్రము తదేక దృష్టితో

నెల్లూరు వర్ధిల్లుచున్నది. ఏలకు ప్రజా ప్రతినిధులు తమ సోదరవర్గమును శాశ్వత దాస్యత్వమున నుంతురో? అటుగాక దాని సత్వమునుండి ప్రజాస్వాతంత్ర్యమును శృంఖలానిబద్ధము గావించి విజయపతాకము నెగుర వైతురో?

* * *

పరస్పర ద్వేషములనూని ప్రజాభిమానము నావహింపుడు. మరొకలా గొనర్చినచో తరతరములవారు మీయారయమునిజేసి కడలేని దుఃఖమున కుములవలసి యుండును. తాత్కాలిక లాభములకు, మోమోటములకు లొంగి మీ జన్మహక్కులను ధారవోయుట తగనికార్యము. ప్రజాప్రతినిధులతో జమీందారు పక్షమున పోరాడిన రైతుసోదరులయెడ గూడ మాకెట్టి మత్సరమును లేదు. సముదాయ విజయము నర్థించి మాతోబాటు ప్రజాభి భుక్తములను సంరక్షించుటకిదే మానీరాజన మొసగుచున్నారము.

---

## మన్నారపోలూరు దాసీల దురవస్థ.

---

జిల్లాబోర్డు యెలక్షన్ జరుగబోవు ముందుగా వెంకటగిరి యెస్టేటు తాలూకా వుద్యోగస్థులు సంస్థానమునకు అనుకూలు డగు సూళ్ళూరుపేట సర్కిలుకు నిల్చిన అభ్యర్థి వాకాటిపిచ్చిరెడ్డిగారికి ఓట్లు ఇవ్వవలెన్నదని దేవస్థాన దాసీలకు వుత్తర్వులు చేసియుండిరట. నవుకరి చేసినరోజు 42 పలముల తూకముగల ప్రసాదమునకు హక్కుగల యీదాసీలు మారాడలేక, చిత్తము అని బదులుచెప్పిరట. 5-1-33 తేది వుదయం మొదలు పోలింగులో ఎన్నికలు ప్రారంభమయ్యెను. సంస్థానం తాలూకా తహశీలుదారు, ఇన్స్పెక్టరు గుమాస్తాలు, జవానులు, ఇల్లిల్లు జొచ్చి ఓటర్లను చతుర్విధోపాయములలో సామ, దాన, భేదములను మూడుపాయములనే ప్రయోగించి, సూళ్ళూరుపేట పోలింగ స్టేషనువద్దకు తీసుకవెళ్ళిరట. అందరువోటర్లతో యీదాసీలున్ను వెళ్ళిరట. వీరిలో చదువను వ్రాయను తెలిసినవారు నలుగురు మాత్రం బ్యాలెటుపేపరు తీసుకొని మార్కుపెట్టినారట. అంతమాత్రముచేతనే వాకాటి పిచ్చిరెడ్డిగారికి పోటీగనిల్చిన బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారికి వోటుయిచ్చినారని అనుమానముగలిగినదట. అందుకుతోడుగా యెచ్చటనో ఒకచోట అందరును గుంపుజేరి "యిదియేమిటే! మన ఓటట! యెక్కడనో వుప్పుకయ్య అవల వుండే రెడ్డిగారికి యివ్వవలసివచ్చింది! యేమిఖర్మమె! ప్రజల సౌఖ్యముకొరకు పాటుపడు బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారికి అధికార్ల బెదరింపులవల్ల మనఓటు యిచ్చుటకు మనకుస్వతంత్రము లేకపోయెగదె!" అని మరికొకరు అనిరట. "సరేమనమేమి చేస్తాము, వుద్యోగస్తులు చెప్పినట్లు వినకపోతే, దేవళంలోపిడస బిగిస్తారు" అనినకతె అన్నదట. ఈవిధముగా వారిలోవారు అనుకొనుచుండగా యెవరోవిని అధికార్లతో చెప్పిరట. ఇకయేమిచెప్ప వచ్చును.'

పిచ్చుకమీద బ్రహ్మాస్త్రము. ప్రతిరోజు రాత్రి 7-8గంటలకు తాలూకాగుమాస్తాలు ఇన్స్పెక్టర్లు దేవాలయమ్ముకు పోవడం, దాసీలనుతనిఖీచేయడం, యేదోవకనెపంపెట్టడం, ప్రసాదం బిగించడం, మరుదినం తాలూకా ఆఫీసు వద్దకు పిలిపించడం, స్టేటుమెంట్లు తీసుకోవడం, యీలాటికర్మములు పెట్టుచున్నారట. ఆ కేసులోదాసీల విచారణలోనే, కాలము గడుపుచున్నారని తెలియుచున్నది. పగలుఆఫీసులో స్టేటుమెంట్లు యిచ్చుట, సాయంకాలము దేవస్థానములో లేని పోని కేసులకు జవాబులు చెప్పలేక అవస్థపడు యీదాసీలగోడవ చాలావరకు విస్తరించినట్లు తెలియుచున్నది. చలిజ్వరములో మూల్గుచూవున్నప్పటికిన్ని అధికార్లవుత్తర్వులకు భయపడిసూళ్ళూరుపేటకుపోయి, వారుచెప్పినట్లే వాకాటపిచ్చిరెడ్డిగారికి ఓటుయిచ్చిన జ్ఞానాంబయున్ను, అందరుదాసీల వలెనేతంటాలు పడుచున్నదట.

ఒక విలేఖరి.

---

## రైతుపార్టీ తా॥ బో॥ అధ్యక్షులకు వెంకటగిరిలో టీపార్టీ

---

జమీందారీరయితుసంఘ పక్షమున గెలుపొందిన వెంకటగిరి, సూళ్ళూరుపేట తాలూకా బోర్డుల అధ్యక్షులగు కటికనేని కళ్యాణరావు, బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగార్లకును, ఉపాధ్యక్షులు కాసరం చెంచురెడ్డి, టి. వెంకటస్వామి రెడ్డిగార్లకును వెంకటగిరి పౌరులు సన్మానము జరుపుటకు ఈనెల 28 తేది వెంకటగిరి బాలికా పాఠశాల ఆవరణమున గొప్పపౌరసభ గావింపబడినది. ఈసభకు సూళ్ళూరుపేట యూనియన్ బోర్డు అధ్యక్షులగు కాకుసుందరరామిరెడ్డిగారు అధ్యక్షతవహించిరి. కారణాంతరములచే శ్రీయుత టి. వెంకటస్వామిరెడ్డిగారు సభకురాజాలక పోయినందులకు సభవారు పరితాపమును వెలిబుచ్చిరి. పౌరులేగాక చుట్టుప్రక్కలనుండి విశేషరైతుగణము సంఖ్యతము యిందుపాల్గొనిరి. ఈసభలో నెల్లూరు న్యాయవాదులగు శ్రీమంగమూరు విశ్వనాథరావు, శ్రీయుత అన్నదాత ఆదినారాయణయ్య, వన్నెలకంటి రాఘవయ్యగార్లును, పౌరపక్షమున బి. రామబ్రహ్మయ్యగారును, కటికనేనివెంకటరామారావుగారును, నెల్లూరు వెంకటరామానాయుడుగారును మాట్లాడిరి. ఆదిమాంధ్ర సంఘోద్ధారకుడగు కమలింప షణ్ముగంజార్జిచే కళ్యాణరావుగారిచే వ్రాయబడినపద్యములు చదువబడెను. తర్వాత శ్రీయుత వెంకటనారాయణరెడ్డి, కళ్యాణరావు, పిచ్చిరెడ్డిగార్లుపచారములకు ప్రత్యుత్తర మిచ్చిరి. సభానంతరము అల్పాహార విందు గావింపబడెను.

B. R-5.

**ముసలివారు పడుచువారగుటకు అద్భుతమైన వీర్యస్తంభన రసాయనము గంటలు వీర్యము ఇచ్చును**

ఈకాలమున ప్రతివారికిని అధిక సంభోగాదుల చేతను సుఖరోగములు తీర్లించుటచేతను మేహవృద్ధిబొంది రక్తము చెడి స్త్రీసౌఖ్యము అనుభవింప జాలకున్నారు. అట్టివారు యీరసాయనము 40 దినములు సేవించినచో తీర్లించిన సుఖవ్యాధులు, దోషము పోయి పుష్టి బలహీనులైనను అపరిమిత వీర్య వృద్ధి కలిగి 50,60 సంవత్సరములు గల వృద్ధులను పడుచు వయస్కులుగా చేయును నిర్వీర్యమైన శరీరమునకు యింతకంటె మందు లేకేదియు లేదనిమీకు 1,2 పూటలలోనే విశదముగాగలదు. లేనియెడల మీసొమ్మును స్టాంపు మూలకా యివ్వబడునని యిందుమూలముగా ఖరారు చేయుచున్నాము. నిషా అలవాటు ఉన్నయెడల యీమందువలన తగ్గిపోవును. 40 రోజులకు సరిపోవుమందు రూ 5—0—0 వి. పి. ఖర్చు 0—6—0లు.

డాక్టరు రత్నం బ్రదర్సు, మెడికల్ హాల్, మూరుపేట, (కృష్ణాజిల్లా)


## డెమోక్రాటిక్ సోషలిస్టుపార్టీ

పై పార్టీపేరుతో మునిస్వామి నాయుడు యం. కె. రెడ్డి, సామి వెంకటాచలము శెట్టిగారలు, తదితరనాయకులుచేరి ప్రజాపక్షమును యీరాష్ట్రమున నిలబెట్టబోవుచున్నారు. నెల్లూరుమండలమున ఈ పార్టీ నెలకొల్పుటకు బహుశా పిబ్రవరి 10 తేదిన నెల్లూరునందు నాయకుల సమావేశము జరుగబోవనున్నది. దీనికి కొందరు మద్రాసునాయకులువత్తురని తెలియుచున్నది. దీనిని యీజిల్లాలోస్థాపించి పూర్తిగా పనిచేయుటకు బుచ్చిరెడ్డిపాళెం వాస్తవ్యులు దొడ్ల ముద్దుకృష్ణారెడ్డిగారు పూనుకొనెదరని తెలియుచున్నది.


## ఉపాసనా ప్రభావము.

మీ భవిష్యత్తులోని ప్రశ్నలకు దివ్యదృష్టివలన సరియైన సమాధానములను వ్రాసి వి.పి. పోస్టుద్వారా మీకు పంపుదుము. 5ప్రశ్నలకు రూ. 1-4-0. 12 ప్రశ్నలకు రూ. 2-4-0.

మీ గృహములయొక్కయు, పశుశాలలయొక్కయు, లేక నూతనస్థలముల యొక్కయు ప్లానులను చేసిపంపిన వాటియొక్క బలాబలములును; అందు,వాస్తు, . భూగర్భశల్య జల ప్రయోగ పిశాచాది దోషము లున్నవో లేవో పరిశోధించి చూచి యుండినచో వాటికి శాంత్యాది విధులు మొదలగు ప్రతియంశములను విపులముగా మీకు తెల్పుదుము. ఇందులకు వి. పి. ఖర్చులతో సహా రూ.2-4-0

సర్వగ్రహదోషములు తొలగుటకును ప్రయోగ లక్షణములు వీడిపోవుటకును భూత ప్రేత పిశాచముల బాధలు తొలగుటకును సమస్త వశీకరణాదులకును మహామంత్రయంత్రతాయెత్తులుపంపుదుము.

ఆడ్రెసు:— "మాంత్రిక చక్రవర్తి"
ప్రొఫెసర్ అంజక్, ఎం. ఎ,
అక్కలీస్టు, బెజవాడ.


## మా మద్రాసు లేఖ.

జమీన్ రైతుబిల్లు—జమీందార్ల కుట్రలు.

(మాప్రత్యేక విలేఖరి.)

చెన్నపురి జనవరి 28.

గత ఒక వారమునుండి మద్రాసు రాజకీయ రంగమును కలవర పరచుచున్న విషయము జమీన్ రయితు సమస్యయే. కృష్ణా జిల్లాబోర్డు సంఘము, మధుర మునిసిపాలిటియందును బొబ్బిలి రాజాగారు గావించిన దురంతములను గూర్చి, శ్రీయుతులు, కట్టమంచి కోళండరెడ్డి, కె. ఆర్. వెంకటరామయ్యరు గారలు ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానములు మంత్రివర్గమువారికి చిక్కులు కలుగజేసినవి. ప్రభుత్వమువారిచే ప్రవేశపెట్టబడిన మద్రాసు యెస్టేటుల్యాండుయాక్టు సవరణచట్టము జమీందార్ల అనుహాజ్ఞలలోనున్న జస్టిసు పక్షమునకుబాధ లాచి నైచినది. ప్రజాప్రతినిధులుగ యెన్నుకొనంబడిన వెంకటగిరి కుమారరాజాగారు, బొబ్బిలిరాజాగారు వీర్ల అనుహాజ్ఞలలోనున్న మతికొందరు ప్రజాప్రతినిధులను రయితులను రక్షింతురా? జమీందారులకు వెనుక సాయముచేయుదురా? యని లోకమంతయు కళవళపడ సాగినది. శాసనసభ సమావేశమునకు ముందటినాడు జమీన్ రైతు నాయకులందఱొకచోట సమావేశమై రైతుల కనుకూల రూపకముగనున్న ప్రభుత్వపు బిల్లు నెటులోకాన నిశ్చయించిరి.

రైతు ప్రతినిధుల తీర్మానము, ఆసభలో మునిస్వామినాయుడు, వెంకటాచలము శెట్టి వంటివారలు పాల్గొనుట జమీందార్లకు హడలుకల్గించినది. సోమవారమునాడు శాసనసభా భవనమంతయు రైతులచే క్రిక్కిరిసి పోయెను. శ్రీయుతులు, వేమవరపు రామదాసుపంతులు, పసుమర్తి సుందరవరదులు గారలు శాసనసభ్యులను కలిసికొని బిల్లు నెదిరించ వలసినదిగ గోరుచుండిరి. దీని నంతయు జూచి వెంకటగిరి కుమారరాజాగారు ఖంగారుపడి బొబ్బిలిరాజాగారి వద్దికివెళ్ళి "కొంపగూలినదని" విన్నవించిరి. పిమ్మట యిరువురును గలసి ప్యాంటెలు దొరగారి గుమ్మమునకువెళ్ళి సోమవారమునాటి వరకు బిల్లును వాయిదా వేయించవలసినదిగ ప్రార్థించి యందుల కంగీకరింప జేసిరి. అనుకొన్న ప్రకారము బిల్లు వాయిదా వేయబడినది. కాని జమీందార్ల మాత్రము ఖంగారు మానలేదు. రైతునాయకుల తో రాయబార మారంభించిరి. ప్రభుత్వపు బిల్లు నుపసంహరించుకొనుటకు తాము తోడ్పడుదు మనియు, సామి వెంకటాచలముశెట్టిగారుపపాదించినరైతుబిల్లును తాము ప్రతిపాదింప దలచినట్లు వాగ్దాన మొసంగవలయుననియు, కుమారరాజాగారు చేర మారంభించిరి. కాని రైతునాయకులందు లకంగీకరింపలేదు. జమీందార్లు యిప్పుడు రైతులకు ప్రతికూలముగ ఓటు చేసినచో భవిష్యత్తులో రానున్న శాసనసభా యెన్నికలలో తమపక్షమునకు దెబ్బతగులుననియు, తమ జస్టిసుపక్షములోననే చీలికలు కలుగవచ్చుననియు, నూహించి ప్యాంటెలు దొరగారికి మనవి చేసి బిల్లును సోమవారముగూడ వాయిదా వేయిం

మకొనుటకు అంగీకరింపజేసిరి. రాబోవు కౌన్సిలులో తాము స్వీయబలమును సుస్థాపిత మొనర్చుకొని బిల్లును ప్రవేశపెట్టి రైతులను గొంతుగోయుట కెదురుచూచుచున్నారు. ముఖాముఖిగ వెలువడిన గ్రంథముతో వ్యవహరింప ప్రవృత్తి జమీందార్లకు లేదు. కాని యీమాయల నర్థముచేసికొను శక్తి రైతులకు మాత్రము కలదని వారు నెరుగుట శ్రేయము.

# నెల్లూరుజిల్లా ఎలెక్షనులు.

(పోలవరపు రామబ్రహ్మంగారు.)

ఈసంవత్సరము పంటనష్టమయ్యె జమీందారీ గ్రామ స్త్రీవారి సవారీ చేయుచున్నట్టున్నది. యింతకు మన దౌర్భాగ్యమిట్లు పరిణమించినది. రయితుల అసహాయత, దౌర్బల్యము, దుష్కాలము, అన్నియు నేకమయినవి. నిరుపేదలగు రయితుల హింసించి పదతాడిన మనస్సు జమీందారు ప్రజాప్రతినిధునిగ నిల్చుండ నిలుచుటేమి—నోరువాయిలేని వారు తమ నోట్లను విక్రయించుకొని ఆత్మ వినాశము చేసుకొనుటేమి? కుమారరాజా విజయమునకు వారును వారి అనుయాయులును గర్వించవలసినదే కాని లోకము విశ్వసించవలెను. ఎట్టి యత్నకృత్యములో ఇట్టి ధనాఢ్యులు నేడు లోకలుబోర్డు సంస్థలందు విజయమొందె గర్వింపుచున్నారో యెల్లరెరుగుదురు. లోకమును కనుమూయుచున్నారు. ధనమును యీనివుడు యుక్తములగు పదవులకయి వ్యయపాత్రయముగా వెచ్చింప వేకువలయిన వారెందరో అనుదినమును కల్పింపుచునే యున్నారు. తనచే పరిపాలితులగు వారివలన గ్రహింపబడి అక్రమములనాచరణముల నబ్బువారిని తన తాబేదార్లుగా నియమించుకొని నీతినియమ రహితముగా పరిపాలన చేయువారికి ప్రజాప్రతినిధ్యమా? దుష్కాలము!

ఏనాను మనము చింతింపబనిలేదు. జమీందారీ రయితాంగము దీక్షవహించితే జమీందారుల పాదసేవచే మాంద్యమునొందినము నిద్రపోకుందము కన్నుల నెరిది తన యాధిక్యతను, తన శక్తిని గుర్తించినది.

1930 లో జరిగిన యెన్నికలలో రయితు శక్తిని జమీందారు గుర్తింపలేదు. యిప్పుడన్ననో అట్లుగాక రయితుసంఘమువలనప్రబల ప్రబోధముకలిగినది. యింకొకటి స్వల్పకాలములో కలిగినమార్పు యింకొకటి రెండు వత్సరములలో సంపూర్ణ పరివర్తనము కలుగగలదు.

ఈపత్రికా ముఖమున సమదినమును బహిర్గతములగు జమీందారుని కృత్యాలు తలచినచో గగుర్పాటు కాదము చున్నది. నిజముగా నెన్నియో అక్రమములు అన్యాయములు జమీందారీ రయితులు అనుభవించుచున్నారు. వారి మొరాలకించువారులేరు. ధనవంతులగుటచేత ప్రభుత్వాధికారులను సౌక్యము కల్పించుకొని అక్రమములనణచుటకు ముందంజ వేయుటలేదు.

మారిన చట్టము వలనయినను రయితులకొంతవ్యవహారము విశాల మొందు సేవాయని యూహించిన, ప్రభుత్వ మిప్పుడు జమీందారుల యధీనమై యున్నది. కాంగ్రెసు సభ్యులా, వృథా మిగ రయితుల పక్షాలై పోరాడువారు తక్కువ. పోట్లాకై జమీందారులు చేయరానిదేమున్నది. ప్రజాశక్తినిపదదారిన మొన్నరిమునకు ధనాఢ్యులు వెలుకంబవేయుదురు. శాసనసభా సభ్యులయినను యెన్నికలలో కేవలము ధనముగాన రయితులను మేలుచేయుదుమని శుష్కవాగ్దానము లిచ్చుచు. పదవీభ్రష్టించిన తోడనే ప్రజల్లయాశయములనే శిక్షించును. పరిస్థితులు బంధిగానే స్థయించున్నవి. శ్రీయుత స్వామి వెంకటాచలం శెట్టిగారు వినుకొండ దేశభక్తుడు, ఉద్యోగములకు పాత్రులైనవారు కారు. రయితులకష్టనిష్ఠురము లెరిగినదిట్టి. యేనాటికయిను లొంగిపోవరని ప్రజల విశ్వాసము. ఎనను తరితర ప్రజాప్రతినిధులను శ్రేష్ఠపుమ్మకొని జమీందార్లకు దోసిలొగ్గక సహాయ పడిన మారిన చట్టము నెగ్గగలరు. ప్రభుత్వము వారయినను ప్రజలభ్యుత్థానరచి రయితులకు చేయూతనొసగుట సత్ప్రభుత్వ ధర్మమనివిన్నపము.

గత యెలెక్షన్ ఫలితముల గమనించినచో నయితక విజయము మనకే యనవచ్చును. జమీందారీ రయితు సంఘమువారు ద్విగుణీకృతశక్తితో పరిశ్రమ యొనరించినచో అనతికాలముననే గమ్యస్థానముచేరగలరు. సక్రమాందోళనము వలన జమీందారీ రయితు సమస్య అఖిలభారత సమస్యగా పరిణమించ వలయును. ప్రభుత్వ దృష్టినాకర్షించవలెను. రాజకీయములతో మనకెంతమాత్రమును ప్రసక్తిలేదు. సాధ్యమగునంతవరకు మననాయకు లయినను కాంగ్రెసుపార్టీకి సంబంధించని స్వతంత్రపక్షము వారైయున్నచో మంచిది.

జమీందారీ రయితులు ప్రత్యేకము కొన్ని యిబ్బందులకు లోనైయున్నారు. పర్యాయ రయితులవలెకూడను మనకును చాలస్వాతంత్ర్యసముకలదు. వారికిగల సౌకర్యములు మనకు లేవు. నిరంకుశ పరిపాలనమున మనము మ్రగ్గుచున్నాము. బాహ్యలోకమునకు ప్రభుత్వమున నాడున్నారు. ఒక విధముగా వాయప్యరాజ్యమునకు మనకంటె సమీపము నందున్నారనవచ్చును.—

---

# అధ్యక్షుల ఎన్నికలు.

## సూళూరుపేట.

బద్దెపూడి వెంకట నారాయణ రెడ్డిగారు (జిల్లాజమీందారీ రయితుసంఘ కార్యదర్శి) అధ్యక్షులుగను, శ్రీ. వెంకటస్వామి రెడ్డిగారుపాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

## కోవూరు.

రేబాల గోపాలరెడ్డిగారధ్యక్షులుగను, కొట్టెగుండాల బాలకృష్ణారెడ్డిగారు పాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

## పొదిలి.

టి. క. రామస్వామి అయ్యరుగారధ్యక్షులుగను, మాకినేని సర్వయ్యగారుపాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

## కనిగిరి.

కోటపాటి మాలకొండారెడ్డి గారధ్యక్షులుగను చిమట శంకరయ్యగారుపాధ్యక్షులుగ నెన్నుకొన బడిరి.

## వెంకటగిరి.

కట్టకినేని కళ్యాణరావు గారధ్యక్షులుగను కాసరం చెంచురెడ్డిగారుపాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి

## కందుకూరు.

రావుసాహెబు యం. ఎ. అబ్బాయినాయుడు గారధ్యక్షులుగను, పుష్పబూరు కొండపనాయుడు గారుపాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

## దర్శి.

అబ్బు బాలయగారధ్యక్షులుగను, వి.వి. రమణారెడ్డిగారుపాధ్యక్షులుగ నెన్నుకొనబడిరి.

## నెల్లూరు.

సంకల్ల కోదండరామిరెడ్డిగారధ్యక్షులుగను, మిరియాల శేషురెడ్డిగారు ఉపాధ్యక్షులుగ నెన్నుకొన బడిరి.

---

(౩-వ పేజీతరువాయి.)

## సమగ్రమగు చట్టము గావలెను

ఈకారణము వలన, ప్రభుత్వము వారును శాసన సభవారును, ప్రస్తుత మీచట్టమును సవరించకున్న ఎడల జమీందారీ రైతు సంఘమువారు దెలుపుచున్నారు. ఈసమస్యను సంతృప్తికరముగ పరిష్కరింపవలె ననుచో, రైతులకును జమీందారులకును గల సంబంధముల నిర్వచించి స్థిరమగు సమగ్రమగు చట్టమును ప్రవేశ పెట్టవలెను. మరి యొక విధముగ నీసమస్య పరిష్కరింపబడజాలదు.

## నకలుమందులను చూచి మోసపోకుడు.

నలుబది సంవత్సరములుగా ప్రఖ్యాతిజెందినది. కేవలము బాధహారిణి.




తలనొప్పుల మాన్పును, వాయుపోటుల బాపును, పార్శ్వపు నొప్పుల పారద్రోలును, పోట్లు పోగొట్టును, బెణుకుల క్షేమంచును, వాపుల రూపుమాపును, దగును తగ్గించును, దురదను తొలగించును.

మద్రాసు, మైసూరు రాష్ట్రములకు మొత్తపు ఏజంట్లు,
ప్యారీ అండు కంపెని,
6, బందరువీధి, మద్రాసు.

అమృతాంజనం డిపో,
మద్రాసు, బొంబాయి,
కలకత్తా.

## కృషీవలుడు

ఆంధ్రదేశ వ్యవసాయకుల పాలిటిసురభి
తిరుపతి జమీందారు ... ము ... సహాయ్యము
... మాన్యము
1, 15 తేదీల వెలువడు పక్షపత్రిక.
సం॥ చందా 2. రూపాయలు మాత్రమే.
పత్రిక కార్యాలయము
నెం 6. లాయరు చిన్నతంబి మొదలివీధి
జార్జిటౌను, మద్రాసు.

## త్రిలింగ

మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక విషయముల నిష్పక్షపాతముగ చర్చించు వార పత్రిక. సంవత్సర చందా రూ 2½/- మాత్రము. వలయువారీ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనుడు.

మేనేజరు 'త్రిలింగ' 323, హైరోడ్డు,
తండియార్పేట, మద్రాసు.

# గ్రాండ్ నేషనల్ స్వీప్ (లాటరీ)

ఐరిష్‌హాస్పిటల్ ట్రస్టు లిమిటెడ్ వారిచే నడుపబడుచున్నది

24 మార్చి 1933 సం॥ తేదీని ఐన్‌ట్రీ (ఇంగ్లాండు)లో పందెము జరుగును

చందా, మామూలు మెంబులు ది 2—2—33 సం॥ వరకు టిక్కెట్టు 1-కి రు 7—12—0 లు.

# లింకోలన్ షైర్‌హ్యాండీక్యాప్ స్వీపులాటరీ.

మ్యాచుయల్ క్లబ్బు వారిచే నడుపబడుచున్నది

22 మార్చి 1933 సం॥ తేదిని లింకోలన్ (ఇంగ్లాండు)లో పందెము జరుగును.

చందా, మామూలు మెంబులు ది 22—2—33 సం॥ వరకు టిక్కెట్టు 1-కి రు 4—12—0 లు.

ఉపై రెండుక్లబ్బులటిక్కెట్లున్ను దిగువ విలాసదారుయొద్ద దొరకును. గనుక సొమ్ముతో అర్జిపంపుకోవచ్చును.

టి. వి. రెడ్డి,
అధికారమును పొందిన ఏజెంటు. రాజమండ్రి (తూర్పు గోదావరిజిల్లా.)

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు, వెంకటాద్రిమానాయుడు, జమీందారీరైతు ముద్రణాలయం, రాజవీధి, నెల్లూరు.